జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 3 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 6

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల అర్బన్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు 1వ తేది నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు.ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# గాంధీజీ అడుగుజాడల్లో యువత పయనించాలి

**మహాత్ముడికి కేంద్ర మంత్రి ఘన నివాళి**

**మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి సేవలను కొనియాడిన సంజయ్**

**ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేసిన బండి సంజయ్**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డితో పాటు పార్టీకి చెందిన పలువురు మహాత్ముడికి నివాళి అర్పించారు. మహాత్మాగాంధీ జీవితమే ఒక సందేశమని పేర్కొన్న బండి సంజయ్ కుమార్ మానవ సేవ మాధవ సేవ అనే గాంధీ మాటలను, వారి అడుగు జాడల్లో యువత పయనించాలన్నారు. అంతేగాకుండా ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నమస్సుమాంజలులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడు,ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యుడు,దేశం కోసం నిత్యం పరితపించిన దేశభక్తుడు,స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుడు అని కొనియాడారు.అనంతరం ఖాదీ మహోత్సవ్ ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 'ఖాదీ స్టాల్' లో ఖాదీ బట్టలను కొనుగోలు చేశారు. స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించాలని కోరారు.

## మహాత్ముడు చూపిన బాటలో నడవాలి..

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

ప్రపంచానికి అహింస, శాంతి సిద్ధాంతాలను బోధించిన మహాత్మా గాంధీ బాటలో అందరం నడవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ లోని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రేయిని ఐఏఎస్ అజయ్ కుమార్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ సేవలు మరువలేనివి

**డీసీపీ ఏ.లక్ష్మినారాయణ**



**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని,స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి పురస్కరించుకొని వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మినారాయణ హాజరై మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం సాధించుటలో కీలక పాత్ర పోషించిన ఘనుడన్నారు.అనేక దేశాలు ఆయన మార్గాలను నేటికీ అనుసరిస్తునయన్నారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ ముందుతరాలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ సీ.సీ.ఆర్.బి. విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి లతో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జైల్లో ఖైదీలు క్రమశిక్షణతో మెలగాలి...

**ఖైదీల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది..**

**కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా జడ్జి ప్రతిమ**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

జైల్లో ఖైదీలు క్రమశిక్షణతో మెలగాలని.. వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్లోని జిల్లా కారాగారంలో ఖైదీల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. శిక్షపడ్డ వ్యక్తిని జైలులో మంచిగా మారుస్తామని.. జైలు నుంచి విడుదలైన తర్వాత బయట సమాజం కూడా ఆదరించాలన్నారు.కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అక్టోబర్ రెండు న ఖైదీల సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.నేరం చేసేందుకు 100 కారణాలు ఉంటాయని.. కానీనేరం చేసిన వాళ్లు మారెందుకు ఒక్క కారణం చాలన్నారు. ఎప్పటికప్పుడు ఖైదీల సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్, జడ్జి, సీపీ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , ట్రైనీ ఐఏఎస్ అజయ్ మార్, డీఎల్ ఎస్ వెంకటేశ్, ఆర్డిఓ మహేశ్వర్ ను మెమెంటోలు అందించి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో

మిగతా 2 లో...

## జైల్లో ఖైదీలు క్రమశిక్షణతో మెలగాలి...

(మొదటి పేజీ తరువాయి...)

సూపరింటెండెంట్ శ్రీనివాస్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి , జిల్లా జడ్జి ప్రతిమ పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్లోని జిల్లా కారాగారంలో ఖైదీల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. శిక్ష పడ్డ వ్యక్తిని జైలులో మంచిగా మారుస్తామని.. జైలు నుంచి విడుదలైన తర్వాత బయట సమాజం కూడా ఆదరించాలన్నారు.కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అక్టోబర్ రెండున ఖైదీల సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.నేరం చేసేందుకు 100 కారణాలు ఉంటాయని..కానీనేరం చేసిన వాళ్లు మారెందుకు ఒక్క కారణం చాలన్నారు.ఎప్పటికప్పుడు ఖైదీల సమస్యలను పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం కలెక్టర్, జడ్జి, సీపీ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , ట్రైనీ ఐఏఎస్ అజయ్ మార్, డీఎల్ ఎస్ వెంకటేశ్, ఆర్డీఓ మహేశ్వర్ ను మెమొంటోలు అందించి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ శ్రీనివాస్,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...



**కోనరావు పేట, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన మహనీయుడు,అహింస శాంతియుత పోరాటం ద్వారా హక్కులను పొందే మార్గాన్ని చూపిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు.సత్యాగ్రహమే ఆయుదంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్, బోయిని దేవరాజు, కరెడ్ల రమేష్ రెడ్డి, మాంధాల లింబయ్య, దేవరకొండ నరసింహ చారి,బండి పౌలు, పెంతల శ్రీనివాస్, బందేల సదానందం, రవీందర్ రెడ్డి, కాశిరం తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**జగిత్యాల్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

అల్లిపూర్ గ్రామం రాయికల్ మండలం అక్టోబర్ 2అల్లిపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పూలమాలవేసి రాయికల్ మండలం ఎమ్మార్వో ఖయ్యూం మాట్లాడుతూ మహాత్మా గాంధీ గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందు ప్రాంతంలో జన్మించాడు .ఆంగ్లేయుల పాలనలో భారతదేశం స్వాతంత్రం సాధించిన వారిలో అగ్రగన్యుడు జాతిపిత గాంధీజీ ఎంతో గాను కృషి చేశాడు అలాగే మురికివాడలను శుభ్రం చేసి అన్ని కులాలు అన్ని మతాలు ఒకటే అని చాటి చెప్పాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శేఖర్, మాజీ సర్పంచ్ అక్కినేని గంగా రెడ్డి ,మండల్ కోఆప్షన్ ముఖిద్ ,సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, గ్రామపంచాయతీ కారోబార్ రాజేందర్, ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

నగరంలోని బుధవారం 37వ డివిజన్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాంనగర్ లోని శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి,శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం లో జరిగిన బతుకమ్మ వేడుకలలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్,డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ముశం శ్రీనివాస్ ను అభినందించిన ప్రభుత్వాస్పత్రి ఆర్ఎంవో సుధాకర్ రావు



**హుజూరాబాద్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

ముషం శ్రీనివాస్ తనకు పాప జన్మించిన సందర్భంగా ప్రభుత్వాస్పత్రికి తన వంతు సహాయం అందించాలనే సంకల్పంతో బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సుమారు పది వేల రూపాయలు విలువ చేసే వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్ను ప్రభుత్వాస్పత్రికి అందించినందుకు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో సుధాకర్ రావు అభినందించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునే స్థోమత ఉన్నప్పటికీ ప్రజలకు ప్రభుత్వాస్పత్రి సేవల పై నమ్మకం కలిగించేందు కురాంపూర్ గ్రామానికి చెందిన ముషం శ్రీనివాస్ తన భార్య ప్రత్యూషను ప్రభుత్వాస్పత్రిలో చేర్పించి డెవలరీ చేయించిన ఆలోచన గొప్పదని ఆర్ఎంవో ఎన్ సుధాకర్ రావు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ముషం శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని,ఆర్థిక స్థోమత లేని నిరుపేదలు ధైర్యంగా ప్రభుత్వాస్పత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అన్నిసదుపాయాలతో పాటు అవసరమైన వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. డెవలరీ వార్డులో వేడి నీటిని అందించేందుకు వాటర్ డిస్పెన్సర్ ను అందించినట్లు తెలిపారు. ఆర్ఎంవో సుధాకర్ రావు మాట్లాడుతూ, శ్రీనివాస్ మంచి ఆలోచనను అభినందిస్తూ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు ఉపయోగపడే మంచి పనులను చేసేందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. శ్రీనివాస్ స్నేహితులు గోషికొండ రాజ్ కుమార్, చేరాల రవితేజ పాల్గొన్నారు.

## దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### 187 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

గత నెల 24న ప్రగతి నగర్ లో ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు దొంగలను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు వారి వద్ద నుండి మొత్తం 187 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్ టౌన్ ఏసీపి జి.నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం ప్రగతి నగర్ కు చెందిన పిట్టల లహరి,ప్రశాంత్ గత నెల 24న ఇంటికి తాళం వేసి షాపింగ్ వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారు,పిట్టల లహరి వెంటనే 100కు సమాచారం ఇవ్వగా కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,తొమ్మిది రోజులుగా ప్రత్యేక బృందాల ద్వారా ఇట్టి ఏరియాలోని సీసీ కెమెరాలు,అనుమానితులను విచారిస్తున్న క్రమంలో బుధవారం గీత భవన్ చౌరస్తాలో త్రిపురాని లహరి,చిలుకాని రాజశేఖర్ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారు పైన తెలిపిన ఆభరణాలను,బాధితురాలి ఇంటిలో నుండి దొంగలించినట్టు ఒప్పుకున్నారు,మొత్తం 187–గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని,ఇద్దరు నేరస్థులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించామని ఏసీపి తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ సి.సి.ఎస్ ఏసీపి కాశయ్య ,ఎస్సై డి. చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పాల్ సింగ్, కానిస్టేబుల్ అనిల్ మహిళా కానిస్టేబుల్ కవిత పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం మూసివేత..

### అధికారుల దృష్టికి వెళ్లిన చర్యలు శూన్యం...

**కోనరావు పేట, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1, కోడ్ నెంబర్ 119, కేంద్రం బుధవారం పనిచేయాలని ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ సెంటర్ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్త నా సెంటర్ నా ఇష్టం అనే చందంగా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే మూసివేసింది.గతంలో కూడా పలుమార్లు ఇలాగే జరిగిన అధికారులు మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలను దేశంలోని అగ్రగాముగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే ఇలాంటి కార్యకర్తల వల్ల సంకల్పం నీరుగారి పోతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు వారు ఆరోగ్యంగా ఉండడానికి గుడ్లు, పాలు, కూరగాయలు, విలువైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుంది. కానీ కొందరు అంగన్వాడి కార్యకర్తలు ప్రభుత్వ మార్గదర్శకాలను పెడచెవిన పెట్టి పై అధికారుల ఆదేశాలను బేఖాతారు చేస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తు మంచిగా పని చేస్తున్న ఇతర అంగన్వాడి కార్యకర్తలకు చెడ్డ పేరు తెస్తున్నారు. ఇదే సెంటర్లో పలుమార్లు




ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగినప్పుడు,అధికారులు హెచ్చరించిన ఇలాంటి పొరపాట్లు చేయడం మానడం లేదు. సంబంధిత అధికారుల అండదండలతోనే ఇలా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు మహిళలకు పోషకాహారం అందించాల్సిన సమయంలో పని దినాలలో అంగన్వాడి కేంద్రం మూసి ఉంచడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించిన పద్ధతి మార్చుకొని అంగన్వాడీ కార్యకర్తపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# స్వాతంత్ర్యం కోసం మహాత్ముడు చేసిన సేవలు మరువలేనివి





### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు మహాత్ముడి స్మరణలో ప్రణవ్

**హుజూరాబాద్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్. అనంతరం జమ్మికుంట మండలం వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ట సంస్థ సందర్శించి, నిర్వాహకులతో కలిసి రాట్నం మీద నూలు వడికిన ప్రణవ్. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు, సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభమై, 1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థగా ఏర్పడిందని, తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారన్నారు. తదనంతరం వొడితల (సింగాపురం) రాజేశ్వర్ రావు సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ, ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకు వచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ గుర్తుచేశారు. ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. తనుగుల...ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువును ప్రణవ్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులకు సంబంధించిన విషయం కాబట్టి ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య



**జమ్మికుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

జమ్మికుంట గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్-బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడారు. మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపిన వ్యక్తి అని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్యాట్ ఇండియా పోరాటం, విదేశీ వస్తువుల తిరస్కరణ మరియు గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగిందన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు వదిలి చేనేత దుస్తులు వాడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, యగ్గని శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, బుర్ర కుమార్ గౌడ్, దేవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జమ్మికుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**



జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నేటి ఆధునిక సమాజంలో అయన చూపిన బాటలో యువత నడవాలని అన్నారు. నేటి ఆధునిక సమాజంలో అన్ని ప్రజాస్వామ్య దేశాలు గాంధీ మహాత్ముడు చూపిన ఆదర్శాలను పాటిస్తాయన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఓడించడం పెద్ద పని విషయం కాదు.. భారత దేశంలో ఉన్న భిన్న మతాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులతో ఉన్న వారిని ఒక తాటిపై తీసుకువచ్చి సత్యం, అహింస అన్న ఆయుధాలతో భారతదేశ స్వాతంత్ర్యానికి మూలకారకుడిగా నిలిచాడన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ళను భారత్ చోడో.. అని, భారతీయులను కారో యా మరో.. అంటూ నినాదించి స్వాతంత్ర్యం ఏర్పడడానికి మూలకారకుడయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తా నందు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శివాలయం పరిసరాలలో చెత్తను శుభ్రం చేసి, సివిల్ హాస్పిటల్ దగ్గర మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు. అనంతరం ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎండీ అయాజ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి, కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దేశిని సదానందం, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయులు "జాతిపిత మహాత్మాగాంధీ" అని రామారావు అన్నారు. గాంధీజీ 155వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ 120వ జయంతి సందర్భంగా లాల్ బహుదూర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా, వ్యవసాయ పరంగా పటిష్టపరిచిన దార్శనికుడు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్ కిరణ్, మహేష్, గోపాల్ రెడ్డి, సాయి, రమేష్, రాజబాబు, రవికుమార్, రమేష్, ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు

**ఇల్లందకుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**



ఈ నెల మూడు నుండి 12వ తేదీ శనివారం వరకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఇల్లంధకుంట నందు దసరా ఉత్సవములను పురస్కరించుకొని శ్రీ శ్రీరామ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవముగా నిర్వహించబడుననీ ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, తీర్థ ప్రసాద వినియోగము జరుగునన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 10 గురువారం రోజున సద్దుల బతుకమ్మ పండగ. 12వ తేదీ శనివారం రోజున దసరా పండగ జరుగునన్నారు. దసరా పండుగ రోజున శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయం నందు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, అర్చనలు, స్నాపన, తిరుమంజనా కార్యక్రమము నిర్వహించబడును మరియు వాహన పూజలు నిర్వహించబడునన్నారు. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ స్వామివారి గ్రామ దేవాలయములో శమీ వృక్ష పూజ జరిగిన అనంతరం శ్రీ స్వామి వారు అశ్వ వాహనం పై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

## గ్రామసభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి

**కొడిమ్యాల, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**



మండలం పూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో జరిగిన అవకతవకలపై గ్రామసభ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని బుధవారం రోజున స్థానిక నాయకులు ఎంపీడీవో స్వరూప కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో గత పాలకుల హయాంలో జరిగిన అవినీతి, పంచాయతీకి సంబంధించిన భూమి అన్యాక్రాంతంపై గ్రామ సభలో చర్చించి సమస్య పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు. నాయకులు కదారి మల్లేశం, రాంరెడ్డి, ముమ్మాడి రామస్వామి, తాజా మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2k రన్

## నేషనల్ యాంటి డ్రగ్ డే సందర్భంగా మారథాన్జెండా ఊపి ప్రారంభించిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ సీఐ తిరుమల్ గౌడ్



హుజురాబాద్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి

సాహితి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవేర్నెస్ కార్యక్రమం 2కె రన్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ జెండా ఊపి మారథన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని.. అటువంటి యువతను మంచి మార్గాలలో నడపడం కోసం సాహితి ఫౌండేషన్ చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని అన్నారు. విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు బానిసలుగా, కుటుంబాలకు లేకుండా, మత్తుకు మారి కుటుంబానికి ఆసర కాకుండా పోతున్నారని. సమాజాన్ని రక్షించాల్సిన విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని. అటువంటి యువతకు మార్గదర్శకంగా సాహితి ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి- రాజమల్లు




సుల్తానాబాద్ , అక్టోబర్ 2, ప్రజా జ్యోతి

భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ, రాజమల్లు, అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పాలక వర్గంతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, అనంతరం మాట్లాడుతూ శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని శాంతి మార్గమే లక్ష్యమని ఎంచుకున్న వ్యక్తి ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కౌన్సిలర్లు నిషాద్ రఫిక్, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి మల్లయ్య ,అనుమల అరుణ బాబురావు, రెవెల్లి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ అలీమొద్దిన్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, పల్ల సురేష్, తో పాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగనుమహిళలు అనందోత్సహాల మధ్య జరుపుకోవాలి..

### తెలంగాణ ఆడ బిడ్డలకు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి

ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ఆడబిడ్డలందరికీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.నేటి నుంచి నుంచి 9 రోజుల పాటు జరుపుకునే పూల పండుగ, బతుకునిచ్చే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలు పూలను పూజిస్తూ ,ప్రకృతిని ఆరాధిస్తూ అత్యంత వైభవంగా ఆనందోత్సహాల మధ్య జరుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబురాలు ముగుస్తాయన్నారు. బతుకమ్మ సంబురాలు సందర్భంగా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారని తెలిపారు. మహిళలు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేసుకొని ఆటపాటలతో సంప్రదాయబద్ధంగా సంబురాలు జరుపుకుంటారని పేర్కొన్నారు.తెలంగాణ పల్లె పల్లెనా బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకోవాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన బుర్ర కుమార్



హుజురాబాద్, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో 28వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బుర్ర కుమార్ గౌడ్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు బుర్ర కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పార్టీలో క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు,మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత,జిల్లా నాయకుడు మేకల తిరుపతి, సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సొల్లు దశరథం, ప్రతాప నాగరాజు పటేల్, ఉప్పు శ్రీనివాస్ పటేల్ ల ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగిందని బుర్ర కుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పిలుపునిచ్చారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యేం హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అహింస మార్గంలో ఆంగ్లేయులను తరిమికొట్టి దేశ స్వాతంత్రాన్ని సాధించిన మహోన్న వ్యక్తి అని ఆన్నారు.దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడు గాంధీజీ అని కొనియాడారు.గాంధీజీ అడుగుజాడల్లో పనిచేయాలని, ప్రతి ఒక్కరు కూడా గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే పిలిపించారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఏ సి పి రమేష్, రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు






సుల్తానాబాద్ , అక్టోబర్ 2, ప్రజా జ్యోతి

సుల్తానాబాద్ పట్టణం లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, ఆర్యవైశ్య భవన్ ఎదురుగా గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింస మార్గాలు ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు, అనంతరం వైశ్య భవన్ లో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ కలియుగ దైవమైన తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు నాణ్యత లేకుండా చేసిన వారిని శిక్షించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి ,అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, సెక్రటరీ తొడుపునూరి రాజేంద్రప్రసాద్ ,కోశాధికారి కొమురవెల్లి శ్రీనివాస్ (కెబి), వాసవీ మాత దేవాలయం చైర్మన్ చకీలం మారుతి, ముఖ్య సలహాదారులు పల్ల కిషన్, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు నాగమల్ల ప్రశాంత్, అధ్యక్షుడు మాడూరి సందీప్ కుమార్, సెక్రటరీ చకీలం సురేష్, కోశాధికారి చిట్టుమల్ల వినయ్ కుమార్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు అల్లంకి లింగమూర్తి, మాదురి ప్రసాద్, చకిలం సత్యనారాయణ , అల్లంకి ఆనందం ,కొమరవెల్లి శ్రీనివాస్(అభిలాష్), పల్ల శ్రీనివాస్, పుల్లూరి రమేష్ ,, నార్ల శ్రీనివాస్, అల్లంకి అరుణ్ , ఐతు రాజేష్,, సముద్రాల ప్రవీణ్ కుమార్, పల్ల అశోక్, పల్ల శరత్, పల్ల అనిల్, శివనత్రి ప్రసాద్, ముత్యాల సాయి సుమంత్, చకిలం వెంకన్న ,చకీలం అరుణ్, నగునూరి చందు, మదూరి పృథ్వీ కృష్ణ, చకీలం మణిదీప్, కొమరవెల్లి సత్యం, చకీలం వెంకటేశ్వర్లు, అయితు శ్రీనివాస్, రామిడి వినీత్ సాయి, అయితు శిరీష్ కుమార్, దయిత అనిల్, కాసం సత్యనారాయణ, అల్లంకి హరీష్, పుల్లూరి శివ శంకర్, ముస్త్యాల ప్రదీప్, ముస్త్యాల శ్రవణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు,

# "అల్ఫోర్స్" లో ఘనంగా గాంధీజీ,శాస్త్రీజీ జయంతోత్సవాలు




**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

గాంధీజీ, శాస్త్రీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని,యావత్భారతవణినిజాగృతం చేసి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప నాయకులని, మహనీయులని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసినటువంటి గాంధీజీ, శాస్త్రీజీ జయంతోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి గాంధీజీ,శాస్త్రీజీ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగాంజీ,శాస్త్రీజీచాలా గొప్పనేతలనిమరియుప్రజలనుప్రభావితం చేసిన ఆదర్శవంతులని చెప్పారు.గాంధీజి ధృడసంకల్పంతో చక్కటికార్యాచరణప్రణాళికలతోప్రజలను ఏకతాటిమీదకు తెచ్చి స్వాతంత్ర్యం సాధించిన అవసరం ఎంతగానో వుందని మరియు బ్రిటిష్ల చెరనుంచివిముక్తిపొందడంతోచాలా గొప్పదేశంగా పిలవడం జరుగుతుందని వారు చెప్పారు. వారి త్యాగాన్ని గుర్తించిమరియులక్ష్యసాధనదృష్టిలో పెట్టుకునిరవీంద్రనాథ్‌టాగూర్ వారిని మహాత్మగా పిలిచారని చెప్పారు.లాల్ బహుదూర్ శాస్త్రిగారు చాలాసాదసీదగాజీవితాన్నిగడిపిఇతరులకు మార్గదర్శకంగా నిలిచారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. దేశ రెండవ ప్రధాన మంత్రిగా విశిష్టసేవలను అందించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. పేదకుటుంబం నుంచి వచ్చిన వారు స్వాతంత్ర్య ఉద్యమం పట్ల అసక్తిని కనబర్చి పాల్గొని అందరి మన్ననలను పొందారని చెప్పారు. మహాత్మగాంధీ చెపట్టినటువంటి పలు కార్యక్రమంలో పాల్గొనడానికి కంకణబద్దులై సహకారంఅందించితనదృష్టినిఆకర్షించాలని చెప్పారు. కేంద్రమంత్రిగా వివిధ భాద్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించిగొప్పసమర్ధతగలనాయకుడిగా ఖ్యాతిగడించాడని గుర్తుచేశారు.ప్రజలందరు వారిని ఆదర్శంగా తీసుకోని వారు ఏర్పరిచిన ఆశయాలను నేరవేర్చి వారికి ఘననివాళి తెలిపినవారవుతారని చెప్పారు. గాంధీజీకి జై ,శాస్త్రీకి జై నినాదాలు చేసి వేడుకలకు వన్నెతెచ్చారు.ఈ కార్యక్రమంలో విద్య సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ ఆత్మహత్య





**వీణవంక, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

వీణవంక మండల పరిధిలోని ఎల్బాక గ్రామానికి చెందిన బొల్లం దేవేందర్ రెడ్డి 27 అను హుజురాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం వచ్చినప్పటికీ తనకింకా పెళ్లి కావడం లేదని,పెళ్లి సంబంధాలు రావడం లేదని, జీవితంలో ఇక పెళ్లి కాలేదేమోనని మానసికంగా,కృంగిపోయి,జీవితంపైవిరక్తిచెందిమంగళవారంరాత్రిసమయంలో గడ్డి మందు తాగగా గమనించిన బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం అశ్విని ఆసుపత్రి ఎల్లారెడ్డిపేటకు తీసుకొని పోగా చికిత్సపొందుతూ బుధవారం ఉదయం చనిపోయినాడు అని మృతుని తండ్రి బొల్లం సంపత్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జగిత్యాల, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి దగ్గర గాంధీజీ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ తరపున పూలా మాలలు వేసి నివాళులు అర్పించా రు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు దూ రిశెట్టి మమత, మామిడాల రాజగోపాల్, ఇట్యాల రాము,ధర్మేందర్, కదర్ల లా వణ్య మామిడాల కవిత,సుజాత, నిఖిల్ సుమంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోడిసెలపేట గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**ఎండపల్లి, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుడిసెలపేట గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి హఫీజ్ గారు మహాత్మా గాంధీ గారి ఫోటో కి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం హఫీజ్ గారు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సత్యం, అహింస అనే ఆయుధాలతో ప్రారదోలి దేశానికి స్వాతంత్రం సిద్ధింపజేసి దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అనంతరం గ్రామంలో బతుకమ్మ పండుగ పురస్కరించుకొని స్వచ్ఛభారత్ ను నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం డి హఫీజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ ,ఆశా కార్యకర్తలు సరళ, మమత ,అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది రవి, ప్రభాకర్, రాజేష్, అనీల్, నవీన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో జిపి సిబ్బందికి సన్మానం



**వీణవంక, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

గాంధీ జయంతిని పురస్కరించుకొని వీణవంక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందనీ ఎంపీడీవో శ్రీధర్ అన్నారు.వారు మాట్లాడుతూ ఈ గ్రామ సభలలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం,గ్రామపంచాయతీకి వచ్చిన ఆదాయ,వ్యయాలను చదివి వినిపించడం,జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కొత్త జాబ్ కార్డుల లేబర్ బడ్జెట్ ప్రణాళిక తయారు చేయడం తో సెప్టెంబర్ 17 తేదీ నుండి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామపంచాయతీలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగినదనీ అన్నారు.స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మానవ హారము,శ్రమదానము,పారిశుధ్య కార్యక్రమాలు,మంచినీటి ట్యాంకుల శుభ్రత అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటడం,నర్సరీ నిర్వహణ పారిశుద్ధ్య కార్మికుల యొక్క ఆరోగ్య సమస్యల కోసం వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేయించి హెల్త్ కార్డులు జారీ చేయడంతో పాటు ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సురేందర్ కుమార్,మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్, ఉపాధి హామీ ఏపీఓ స్వామి పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన జగిత్యాల జిల్లా బిసి సంఘం నాయకులు

**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 2, ప్రజా జ్యోతి**

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ గారు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన జగిత్యాల జిల్లా బిసి సంఘం నాయకులు.ఈ సంధర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు, ఈ ప్రపంచంలో సత్యం మరియు అహింసా మార్గాలను ప్రసిద్ధం చేసిన జాతిపిత బాపూజీ మహాత్మాగాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాపూజీ దేశానికీ అందించిన సేవలు మరియు స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు. మరియు జై జవాన్, జై కిసాన్ నినాదంతో జవాన్లు, రైతుల గుండెల్లో ధైర్యం నింపిన మాజీ ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, లాల్ బహదూర్ శాస్త్రి గారిని భారతజాతి గుర్తుంచుకోవాల్సిన ఆదర్శ నేతకు ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో–ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుడికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు

**వీణవంక, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**



వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికునిగా పనిచేస్తున్న గుండేటి రాజు బుధవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామాల్లో వీధిలైట్లును బిగించేక్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ తగిలి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వగా కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడని గ్రామస్తులు తెలిపారు.

# సమాచార హక్కు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు..







**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

జాతిపిత మాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఉన్న గాంధీ విగ్రహానికి సమాచార హక్కు విజ్ఞాన సమితి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సత్యాగ్రహమే అహింస మార్గంతోనే పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతి ఒక్కరు మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు స్వరాజ్ , సతీష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత చెట్టు పైనుండి పడి గీతాకార్మికుడికి గాయాలు

**కొడిమ్యాల, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**



ఈత చెట్టు పైనుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలపాలైన సంఘటన బుధవారం రోజు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పురుషోత్తం శ్రీనివాస్ గౌడ్ తన వృత్తిలో భాగంగా చెట్టుపైకి ఎక్కగా జారీపడ్డాడని తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించినట్లు వారు తెలిపారు.

# "అల్ఫోర్స్" లో ఘనంగా బతుకమ్మ ఉత్సవ్





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మకు చాలా ప్రత్యేకత ఉన్నదని,విశిష్టత కలిగిన పండుగ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి ఇతర అతిధులతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ మైదానంలో వేడుకగా నిర్వహించినటువంటి "అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్" కు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ,దుర్గామత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ చాలా గొప్పగా జరుపుకుంటారని, ప్రేమ అప్యాయత వెదజల్లుతుందని చెప్పారు. ప్రత్యేకంగా పల్లెలలో ఈ పండుగను చాలా వేడుకగా సామూహికంగా జరుపుకుంటారని తెలుపుతూ ఈ వేడుకను 9 రోజులపాటు వివిధ రకాల బతుకమ్మలతో నిర్వహించి ఆ దుర్గామాత ఆశీస్సులు పొందుతారని చెప్పారు. పార్వతి నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను తమ దుఃఖాన్ని తెలియజేయడానికి మెరుపర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను జరపడం తరతరాలనుండి వస్తుందని చెప్పారు.సుమారు వేయి సంవత్సరాల నుండి ఈ వేడుకను చాలా రంగురంగుల పూలతో ప్రకృతి పూలకరించే విధంగా పార్వతి దేవి సంతృప్తిపడే విధంగా సంబరాలను జరుపుకుంటారని చెప్పారు.హాజరైన అతిథులు మాట్లాడుతూ బతుకమ్మ 9 రోజుల పాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పించి దీవేనెలు పొందుతారని తెలుపుతూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం చేసి చివరి రోజున సద్దుల బతుకమ్మను పేర్చి పార్వతిదేవిని ప్రసన్నం చేసుకుంటారని బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి శరన్నవరాత్రులను చాలా గొప్పగా వివిధ రకాల అమ్మవారికి ప్రీతికరమైన పూజలతో, నైవేద్యాలతో విశేషంగా జరుపుకొని కుటుంబంతో గడుపుతారని చెప్పారు. వేడుకలలో భాగంగా అడిన కోలాట, పాడిన బతుకమ్మ పాటలు చాలా అలరింప చేసాయి. సుమారు 300 మంది ఉపాధ్యాయినిలు వివిధ రకాల బతుకమ్మలతో పాల్గొని భక్తి ప్రపత్తులను చాటారు.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ గ్రూప్ అఫ్ స్కూల్స్, కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయినిలు, తల్లితండ్రులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సహనం, సన్మార్గమే మంచి జీవితానికి సూచికలు





## హుజురాబాద్ కోర్టు న్యాయమూర్తి పాలడుగు అలేఖ్య

**హుజూరాబాద్, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**

మనిషి తన జీవితంలో సహనం కోల్పోవద్దని. సన్మార్గంలో నడవాలని, మంచి జీవితానికి సూచికలుగా వీటిని భావించాలని హుజురాబాద్ కోర్టు న్యాయమూర్తి పాలడుగు అలేఖ్య అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని సబ్ – జైలులో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలడుగు అలేఖ్య మాట్లాడు తూ, క్షణికావేశంలో మనం చేసిన తప్పులు మన జీవితానికి ముప్పుగా పరిణమిల్లుతా యని అన్నారు. ఒక పని చేసే ముందు ఒక్క క్షణం ఆలోచిస్తే తప్పు జరగదని ఆమె అన్నారు. గాంధీ మార్గం మన జీవితానికి మంచి చేస్తుందని చెప్పారు. అహింసతోనే ఆయన మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన విషయాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. అనంతరం సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి నాంపల్లి దేవేందర్ మాట్లాడుతూ, గాంధీ మార్గమే నేటి తరానికి ఆదర్శంగా ఉండాలన్నారు. హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్మాట్లాడుతూ, మనిషి పశ్చాత్తాప పడ్డప్పుడు జీవితంలో మార్పు వస్తుందన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కమిటి జాతీయ అధ్యక్షులు ప్రజా కవి నాగుల సత్యంగౌడ్ మాట్లాడుతూ, మనిషి శాంతి స్వభావంతో నడుచుకొని సమాజ అభివృద్ధి కోసం పాటుపడినప్పుడే సార్థకత ఏర్పడుతుందని అన్నారు. క్షణికావేశంలో తప్పులు చేసి తిప్పలు పడవద్దని సూచించారు. ఈ సందర్భంగా తన కవితను సత్యం గౌడ్ న్యాయమూర్తి పాలడుగు అలేఖ్యకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ...

**కోనరావు పేట, అక్టోబర్ 2, ప్రజాజ్యోతి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన కదిరే దుర్గారెడ్డి పద్మల పెద్దకొడుకు విష్ణువర్ధన్ రెడ్డికి ఈ సంవత్సరం జరిగిన నీట్ పరీక్షలో 585మార్కులనురాగ, సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ విష్ణువర్ధన్ రెడ్డిని చదివించారు, అందుకు తగిన ఫలితం దక్కడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. విష్ణువర్ధన్ రెడ్డికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ చేసిన పట్టణ సిఐ




**జమ్మికుంట, అక్టోబర్ 2, ప్రజా జ్యోతి**

జమ్మికుంట పట్టణంలో ఆటో నడుపుతున్న ఆటో యూనియన్ డ్రైవర్లకు బుధవారం సాయంత్రం పట్టణ సీఐ వరంగంటి రవి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట టౌన్ ఆటో యూనియన్ డ్రైవర్లను ఓనర్లను పిలిచి కౌన్సెలింగ్ చేయడం జరిగిందన్నారు. బస్టాండ్, గాంధీ చౌక్ దగ్గర ఆటోలు అడ్డదిడ్డంగా రాంగ్ పార్కింగ్ చేసినట్లయితే.. ప్రజలను ఇబ్బందులకు గురిచేసినట్లయితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.